Digital, tmedia.net.in

# టీ-మీడియా

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 139
సంచిక : 251
పేజీలు : 4
బుధవారం, జూన్ 03, 2026

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

## పిడుగు పాటుకు 35 మేకలు మృతి



**టీ మీడియా, జూన్2, ములుగు బ్యూరో :**ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలోని అలుబాక గ్రామ శివారుల్లో పిడుగు పాటుకు 35 మేకలు మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం.మంగళవారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షానికి పిడుగు పడటంతో మజ్జా చంద్రయ్య కు చెందిన సుమారు 35మేకలు అక్కడిక్కడే మృతి చెందాయి. బర్రెబొంద గ్రామ శివారులో పిడుగు పాటుకు 3దుక్కిటేద్దులు మృతి చెందినట్లు తెలిపారు. పిడుగుపాటుకు చిన్నక్క, నర్సింహారావు కాపారులకు స్వల్ప గాయాలు కావడంతో 108 లో వెంకటాపురం వైద్యశాల తరలించి నుంచి చికిత్స నిర్వహించారు.

# ప్రజా సంక్షేమం, సమగ్ర అభివృద్ధే లక్ష్యం

### -మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





**టి మీడియా, జూన్ 2 , భద్రాద్రి కొత్తగూడెం** :తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రగతి మైదానంలో మంగళవారం ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ముందుగా తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం జిల్లా ప్రజలనుద్దేశించి మంత్రి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద జూలూరుపాడు మండలానికి చెందిన యెల్లంకి కలావతి (జూలూరుపాడు), కేలోత్ బాలూ (సాయిరాం తండా), బడావత్ లలిత (గుండ్లరేవు), చిమట వెంకట నరసమ్మ (సంబునిగూడెం)లకు మంత్రి మంజూరు పత్రాలను అందజేశారు. అలాగే 478 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాల కింద రూ.51.06 కోట్ల విలువైన చెక్కులను అందజేశారు. వ్యవసాయ యాంత్రికరణ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ ఉత్పత్తిదారుల సంఘాలకు రూ.59.53 లక్షల విలువైన ఆర్థిక సహాయ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వివిధ విద్యాసంస్థల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే కళాప్రదర్శనలు సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అలాగే వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రగతి ప్రదర్శన స్టాళ్లు సందర్శకులను ఆకట్టుకొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.అంతకుముందు జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కార్యాలయంలో తన క్యాంపు కార్యాలయం, ఐడీఓసీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్ అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, డిఆర్ఓ పద్మావతి, కొత్తగూడెం ఆర్డీవో మధు ప్రజాప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, రైతులు, విద్యార్థులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## వైద్యుల కొరతతో అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రి

### -వైద్యుల కొరతతో రోగుల అవస్థలు




**టీ మీడియా, జూన్ 2,దమ్మపేట:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన చోట సమస్యల కేంద్రంగా మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఏజెన్సీ ప్రాంతాలతో పాటు సరిహద్దు గ్రామాల ప్రజలకు ప్రధాన వైద్య కేంద్రంగా ఉన్న ఈ ఆసుపత్రిలో వైద్యుల కొరత, ఖాళీ పోస్టులు, పరిమిత సౌకర్యాలు రోగులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. అనారోగ్యంతో ఆసుపత్రికి వచ్చే ప్రజలు సరైన సమయంలో వైద్యం అందక నిరాశతో వెనుదిరుగుతున్న పరిస్థితి నెలకొంది.ఆసుపత్రిలో పలువురు నిపుణుల వైద్యుల పోస్టులు ఖాళీగా ఉండటంతో చికిత్స కోసం వచ్చిన రోగులు ఇతర ప్రాంతాల ఆసుపత్రులపై ఆధారపడాల్సి వస్తోంది. అత్యవసర పరిస్థితుల్లో కూడా పూర్తి స్థాయి వైద్య సేవలు అందుబాటులో లేకపోవడం వల్ల పేద, గిరిజన, గ్రామీణ ప్రజలే ఎక్కువగా నష్టపోతున్నారు. ఒకవైపు వైద్యుల కొరత, మరోవైపు సిబ్బంది లోపం కారణంగా ఉన్న సిబ్బందిపైనే అధిక భారం పడుతోంది. రోగుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు మాత్రం తగిన స్థాయిలో అభివృద్ధి చెందలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అవసరమైన వైద్య పరికరాలు, సదుపాయాలు, ప్రత్యేక సేవలు పూర్తిస్థాయిలో లేకపోవడంతో చిన్న సమస్యలకే రోగులు ఖమ్మం, కొత్తగూడెం వంటి ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. దీంతో సమయం, డబ్బు వృథా కావడమే కాకుండా అత్యవసర సమయంలో ప్రాణాపాయం కూడా ఏర్పడే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రజారోగ్య వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని చెబుతున్నప్పటికీ, అశ్వారావుపేట వంటి కీలక ఆసుపత్రుల్లో ఖాళీల భర్తీ విషయంలో నిర్లక్ష్యం కొనసాగుతోందని ప్రజలు విమర్శిస్తున్నారు. వెంటనే ఖాళీ పోస్టులను భర్తీ చేసి, నిపుణులైన వైద్యులను నియమించి, మౌలిక సదుపాయాలను మెరుగుపరిస్తేనే ఈ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుతాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.మొత్తంగా, వేలాది మంది ప్రజలకు ఆశాకిరణంగా ఉండాల్సిన అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రి ప్రస్తుతం వైద్యుల కొరత, సిబ్బంది సమస్యలు, మౌలిక సదుపాయాల లోపాలతో సతమతమవుతుండగా, అధికారులు మరియు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందనే అభిప్రాయం బలంగా వ్యక్తమవుతోంది.

## వైభవంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

### - పాల్గొన్న మంత్రి దనసరి అనసూయ సీతక్క



**టీ మీడియా, జూన్2, ములుగు బ్యూరో:** ములుగు జిల్లాలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభసందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ లో నిర్వహించిన వేడుకలకు మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై తెలంగాణ సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు, ఉద్యమకారుల పోరాట స్ఫూర్తి ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొంటూ అమరవీరులకు ఘనమైన నివాళులు అర్పించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాలాపన చేసి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ప్రజల ఆకాంక్షల మేరకు ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి, సామాజిక న్యాయం, ఆర్థిక పురోగతి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. రైతుల సంక్షేమం, మహిళల సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. తెలంగాణ పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఐక్యత, సౌభ్రాతృత్వంతో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిద్దామని పిలుపునిచ్చారు. అనంతరం ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పి సుధీర్ రామ్నాథ్ కేకన్, జిల్లా అదనపు కలెక్టర్లు, మున్సిపాలిటీ చైర్ పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, గ్రంధాలయ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి ఇంచార్జీ ఆర్డీవో ప్రతాప్, ప్రజా ప్రతినిధులు, స్వతంత్ర సమరయోధులు, తెలంగాణ అమరవీరుల కుటుంబ సభ్యులు, జిల్లా అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.



## నకిలీ పత్తి విత్తనాల విక్రయంపై పోలీసుల దాడి

### 28 కేజీల విత్తనాలు స్వాధీనం

**టి మీడియా, జూన్ 2 , తొర్రూర్:** మహాభూబాద్ జిల్లా తొర్రూర్ మండలం టీక్యా తండాలో నకిలీ పత్తి విత్తనాల విక్రయం జరుగుతున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు తొర్రూర్ పోలీసులు, సీసీఎస్ బృందం సంయుక్తంగా ప్రత్యేక దాడి నిర్వహించారు. ఈ దాడిలో 28 కేజీల నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల ప్రాథమిక విచారణలో

మిగతా 4లో



## పంచాయతీ లో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుక

**టీ మీడియా, జూన్2, ములుగు బ్యూరో :**ములుగు జిల్లా తెలంగాణ అవతరణ దినోత్సవం అనేది తెలంగాణ అవతరణ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం జూన్ 2 న నిర్వహించే రాష్ట్ర అవతరణ పండుగ. ఈ రోజు హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలో అన్ని జిల్లా ల్లో అవతరణ ఉత్సవాలు జరుగుతాయి. బర్ల గూడెం గ్రామ పంచాయతీ లో సెక్రటరీ కోరం భాగ్యరాణి ఆధ్వర్యంలో సర్పంచ్ ఆదిలక్ష్మి తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ ఆదిలక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ అవతరించి నేటికీ 12సంవత్సరాలు అయిందని అన్నారు. ఈ రోజు చాలా గొప్పగా చెప్పుకొదగిన రోజు అని కొనియాడారు. పరాయి పాలనా నుండి విముక్తి కల్గిన పరమ దినంఅని అన్నారు. ఎన్నో ప్రాణ త్యాగాలా వల్ల తెలంగాణ ని సాధించుకున్నామని అన్నారు.జెండా కార్యమానికి గ్రామ పెద్దలు, యువత, పిల్లలు, ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో హాజరైనారు . పంచాయతీ లో జెండా ఎగరవేసి జయ జయహే తెలంగాణ గేయాన్ని అందరు ఆలపించారు.అనంతరం మిఠాయిలు పంచుకొని జై తెలంగాణ జై జై తెలంగాణ అంటూ నినాదాలు చేశారు. గ్రామ పంచాయతీ లో పండుగ వాతావరణం నెలకొందని ప్రజలు హార్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు, అంగన్వాడీ టీచర్స్, ఆశాలు, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## వ్యవసాయ కార్మిక సంఘం కమిటీ ఎన్నిక

**టిమీడియా ,జూన్2, కురవి:**కురవి మండల కేంద్రంలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభలో నూతన కమిటీ 11 మందితో మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది మండలాధ్యక్షులుగా కడియం సత్యం మండల ప్రధాన కార్యదర్శిగా గందసిరి శ్రీనివాస్ మండల ఉపాధ్యక్షులుగా గొల్లపల్లి కృష్ణ మండల సహాయ కార్యదర్శిగా గండమల్ల రోశయ్య మండల కోశాధికారిగా డప్పు సుమన్ మండల కమిటీ సభ్యులుగా కట్ల కృష్ణయ్య భానోతు దేవ శనిగ పురపు వెంకన్న కూండ్రి ఎల్లయ్య కోఆప్షన్ సభ్యులుగా ముగ్గురిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## మహిళ కుటుంబానికి 5 లక్షల పరిహారం

**టీ మీడియా, జూన్ 2, దమ్మపేట:**అశ్వారావుపేట నియోజకవర్గం లోని దమ్మపేట గ్రామంలో గత ఏడాది విద్యుత్ షాక్ కి గురై మృతి చెందిన రంగు కోకిల కుటుంబానికి అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సోమవారం నాడు 5 లక్షల పరిహారం చెక్కును బాధిత కుటుంబానికి చెక్కును అందచేశారు. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది అని భరోసా తెలిపారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి, ఉప సర్పంచ్ ఆగోతు శ్రీను, మరియు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.సబ్ స్టేషన్‌లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలులి టీ మీడియా,జూన్2 ముదిగొండ : ముదిగొండ మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయం వద్ద తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఏడిఈ రమ్య ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఎందరో అమరవీరుల త్యాగాల ఫలంగా సిద్ధించిన తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో, ముఖ్యంగా విద్యుత్ రంగంలో అద్భుతమైన ప్రగతి సాధించిందని కొనియాడారు. వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా సిబ్బంది నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, లైన్‌మెన్లు, సబ్ స్టేషన్ సిబ్బంది మరియు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



# ఓటు హక్కుపై బీజేపీ దాడి




**- పోతినేని సుదర్శన్ , నున్నా నాగేశ్వరరావు**

**టి మీడియా, జూన్ 2 , ఖమ్మం:** రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రజలు కాపాడుకోవాలని, ఓటర్ల జాబితా ప్రత్యేక ధ్రువీకరణ పేరుతో మైనారిటీలు, దళితులు, ఆదివాసీల ఓట్లను తొలగించే ప్రయత్నం జరుగుతోందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ ఆరోపించారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవనం నందు సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ధ్రువీకరణ పత్రాల లేమి కారణంగా పేద ప్రజలు ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఎన్నికల ప్రక్రియను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకోవాలని బీజేపీ చూస్తోందని విమర్శించారు. ప్రజలు ప్రభుత్వాలను ఎన్నుకునే ప్రజాస్వామ్య విధానానికి బదులుగా ప్రభుత్వమే ఓటర్లను ఎంపిక చేసే పరిస్థితికి దేశాన్ని నెట్టివేస్తోందన్నారు. బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య శక్తులన్నీ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు వ్యవసాయ రంగానికి సంబంధించి మాట్లాడుతూ, రైతుల పొలాల్లో విద్యుత్ మీటర్ల ఏర్పాటు, విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించే కేంద్ర ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం రైతు డిస్కంను తీసుకొచ్చిందన్నారు. ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రైతు డిస్కం ద్వారా రైతులు, పేద ప్రజలకు అందుతున్న విద్యుత్ సబ్సిడీలను ఎత్తివేసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులను ముందుగానే అందుబాటులో ఉంచాలని, నాణ్యమైన వ్యవసాయ ఇన్‌పుట్ల సరఫరాకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేసి బ్యాంకు రుణాలు అందేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశం కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్,కళ్యాణం వెంకటేశ్వరరావు, వై. విక్రమ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు,భూక్య వీరభద్రం, యర్రా శ్రీనివాసరావు, బండి పద్మ, మెరుగు సత్యనారాయణ, యం. గోపాల్ రావు మరియు జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

**టి మీడియా జూన్2 కురవి:**తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కొరివి మండలం అయ్యగారి పల్లి గ్రామంలో జాతీయ జెండా ఎగరవేయడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో అయ్యగారి పల్లి గ్రామ సర్పంచ్ జక్కుల మాధవి నాగన్న అదేవిధంగా ఉప సర్పంచ్ జ్యోతి వార్డు సభ్యులు బుడియా మధు అనిల్ కుమార్ యాదవ్ బుడగ రమేష్ కొత్త అచ్చమ్మ జిన్న ఉప్పలమ్మ వడ్లకొండ ఎలంధర్ ఎడ్లకొండ రమణ దొంగల జనార్దన్ రెడ్డి గారుకార్యక్రమంలో కార్యదర్శి పార్వతి కరోబారి శరత్ కడారి రమణయ్య బుడగ రవీందర్ మద్దినాల కొమురెల్లి బుర్ర బిక్షపతి కడారి వీరన్న శ్రీను ఐలయ్య ప్రసాద్, యూత్ అధ్యక్షులు తడబోయిన లింగబాబు బుడిగ సుభాష్ బోలు శ్రీను చింటూ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## డీపీఎస్‌లో తెలంగాణ అవతరణ దినోత్సవం

**టీ మీడియా,జూన్2 ఖమ్మం:** నగరంలోని ప్రముఖ విద్యాసంస్థ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. జూన్ 2వ తేదీన రాష్ట్ర దశాబ్ది ప్రగతి వేడుకల స్ఫూర్తితో పాఠశాల యాజమాన్యం, సిబ్బంది కలిసి ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.కార్ర్కమంలో భాగంగా పాఠశాల చైర్మన్ శ్రీ రవీందర్ రెడ్డి , డైరెక్టర్ శ్రీమతి వినీతా రెడ్డి , మరియు ప్రిన్సిపాల్ శ్రీ రణధీర్ ఎస్ఎల్ ముందుగా తెలంగాణ తల్లిఅమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి భక్తిశ్రద్ధలతో నివాళులర్పించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మువ్వన్నెల జాతీయ జెండాను ఎగరవేసి వందనం సమర్పించారు.పోరాటాల స్ఫూర్తితో ముందుకు సాగాలి. యాజమాన్యంఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ రవీందర్ రెడ్డి మరియు డైరెక్టర్ వినీతా రెడ్డి మాట్లాడుతూ... ఎందరో అమరవీరుల త్యాగాలు, దశాబ్దాల పోరాటాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం నేడు దేశంలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుందని కొనియాడారు. బంగారు తెలంగాణ నిర్మాణంలో విద్యాసంస్థల పాత్ర కీలకమని, విద్యార్థులను ఉన్నతమైన విలువలతో తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. విద్యార్థులంతా అమరవీరుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, నాన్-టీచింగ్ మరియు అడ్మినిస్ట్రేటివ్ సిబ్బంది అందరూ పాల్గొని తెలంగాణ రాష్ట్ర అవతరణ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమం చివరలో అందరికీ మిఠాయిలు పంపిణీ చేశారు.





## మండలంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**టీ మీడియా,జూన్2 ,ముదిగొండ** :తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముదిగొండ మండల వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ముదిగొండ పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ వడ్డేపల్లి మురళీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసు సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఉద్యమం రాష్ట్ర చరిత్రలో ఓ మైలురాయిగా నిలిచిందని, ఉద్యమకారుల త్యాగాల ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల వ్యాప్తంగా ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడ్డాయి.



## ఆవిర్భావ వేడుకల్లో ఉద్యమ స్ఫూర్తి ఎక్కడ..?

**-ఉద్యమకారుల చిత్రపటాలు లేకపోవడంపై విమర్శలు**



**టీ మీడియా,జూన్2,సింగరేణి(కారేపల్లి):**తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సింగరేణి మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించినప్పటికీ, తెలంగాణ సాధన కోసం పోరాడిన ఉద్యమకారులు, అమరవీరుల చిత్రపటాలు లేకపోవడం పలువురి దృష్టిని ఆకర్షించింది.తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో ఏళ్లపాటు ఉద్యమాలు చేసి, ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులు, ఉద్యమ నాయకులను స్మరించాల్సిన సందర్భంలో వారి చిత్రపటాలు కనిపించకపోవడంపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారిక వేడుకల్లో తెలంగాణ ఉద్యమ చరిత్రకు తగిన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడటానికి ఉద్యమకారుల త్యాగాలు, ప్రజల పోరాటాలే ప్రధాన కారణమని గుర్తుచేస్తూ, భవిష్యత్తులో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాల్లో తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని ప్రతిబింబించేలా ఉద్యమ నాయకులు, అమరవీరుల చిత్రపటాలను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.తెలంగాణ ఆవిర్భావ వేడుకలు కేవలం జెండా ఆవిష్కరణతోనే పరిమితం కాకుండా, రాష్ట్ర సాధన కోసం పోరాడిన మహనీయులను స్మరించుకునే వేదికగా మారాలిఅని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.



## సమ్మె విరమణ,విధుల్లోకి విఓఏలు

**టీ మీడియా, జూన్ 2, కూసుమంచి:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డిమాండ్స పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వి ఓ ఏ లు ఎట్టకేలకు మంగళవారం సమ్మె విరమించారు. దీర్ఘకాల అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం వి ఓ ఏ లు చేస్తున్న శాంతియుత నిరవధిక సమ్మె మంగళవారం తో 12 రోజులుగా కొనసాగింది. తమ డిమాండ్స్ అయిన వేతనం పెంపు 20 లక్షల వరకు భీమా సౌకర్యం, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ వర్తింప చేయాలని, అర్హులైన వారికి సి సి లు గా పదోన్నతి కల్పించాలని, పలు రకాల డిమాండ్స్ కొరకు విధులను బహిష్కరించి నిరవధిక సమ్మెకు దిగారు. కూసుమంచి మండల అధ్యక్షురాలు జయమ్మ మాట్లాడుతూ తమ రాష్ట్ర జేఏసీ నాయకత్వం ప్రభుత్వాన్ని, రాష్ట్ర మంత్రి సీతక్కని కలిసి సమస్యలని విన్నపించగా, పరిష్కారం కి హామీ ఇచ్చారని ఆమె చెప్పారు. కనీస వేతనం పెంపు తో పాటు, మిగతా డిమాండ్స్ పరిష్కారం కి ఆరవ తేదీన రాష్ట్ర మంత్రి సీతక్క నుంచి పూర్తి హామీ రానున్నట్లు తమ రాష్ట్ర నాయకత్వం తెలిపారని ఆమె చెప్పారు. రానున్న ప్రభుత్వ హామీ తో తమ భవిష్యత్తు కార్యాచరణ ఉంటుందని ఆమె తెలిపారు .బుధవారం నుంచి విధులకి హాజరై, తమ బాధ్యతలు నిర్వహించనున్నట్లు కూసుమంచి మండల ( జాక్ బిసెర్ప్ ) సంయుక్త కార్యాచరణ కమిటీ అధ్యక్షురాలు వడ్డే బోయిన జయమ్మ చెప్పారు. ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షురాలు దోమల రజిని ప్రధాన కార్యదర్శి లోడిగా మంగతాయి సహాయ సహాయ కార్యదర్శి ఎస్కె నసీమా కోశాధికారి ప్రమీల పలువురు లు పాల్గొన్నారు.



## కేసీఆర్ పోరాట ఫలితమే తెలంగాణ

**-బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ**

**టిమీడియా ,జూన్2, ఖమ్మం :**తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అని బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు గుండాలకృష్ణఅన్నారు.మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన నగరంలోని పలు డివిజన్ లలో బిఆర్ ఎస్ పార్టీ జెండాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఆకాంక్షను సాకారం చేసేందుకు పదవులను అనేకసార్లు కేసీఆర్ త్యాగం చేశారని,తద్వారా పదవుల కన్నా తెలంగాణ నే ముఖ్యమని చావునోట్లో తలకాయ పెట్టి తెలంగాణ ను సాధించారన్నారు.తీసుకువచ్చిన తెలంగాణ లో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి తెలంగాణ ప్రాంతాన్ని అభివృద్ధి చేశారన్నారు.కానీ గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి తెలంగాణను ఆగం చేస్తుందన్నారు.కాంగ్రెస్ పాలన తో విసిగి పోయిన ప్రజలు మరలా కేసీఆర్ నీ ముఖ్య మంత్రిగా చేసేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.పార్టీ శ్రేణులు దీనిని దృష్టిలో ఉంచుకొని కేసీఆర్ ను మరల ముఖ్య మంత్రి నీ చేసేందుకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు.ఈకార్యక్రమంలో మెంతుల శ్రీశైలం,కనకం భద్రయ్య,ముక్కాల రాజేష్,యర్రా అప్పారావు, బొల్లెపల్లి విజయ్,వేముల సత్యనారాయణ, సుదగాని నరేష్,కట్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లిలో పచ్చిరొట్ట విత్తనాల పంపిణి

**టీ మీడియా,జూన్ 02,సింగరేణి(కారేపల్లి)** :కారేపల్లి సోసైటీ ద్వారా రైతులకు అందుబాటులో ఉంచిన పచ్చిరొట్ట విత్తనాలను మంగళవారం చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు పంపిణిని ప్రారంభించారు. సోసైటీలో జీలుగు, జనుములు అందుబాటులో ఉన్నాయని చైర్మన్ తెలిపారు. సబ్సిడీ పోను జీలుగు 30 కేజీల బ్యాగు రూ. 2460, జనములు 40 కేజీల బ్యాగు రూ.3110 లకు ఇవ్వటం జరుగుతుందన్నారు. కావల్సిన రైతులు మండల వ్యవసాయశాఖ లో కూపన్లు తీసుకోని సోసైటీ కార్యాలయాన్ని సందర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బొల్లు హనుమంతరావు, డైరెక్టర్లు అడ్డగోడ ఐలయ్య, మర్సకట్ల రోశయ్య, కొత్తూరు రామారావు, మధ్యాహ్నపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.





## సింగరేణిలో ప్రత్యేక ఆకర్షణగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**సర్పంచ్ టోనీ ఆధ్వర్యంలో పండుగ వాతావరణం**

**టీ మీడియా,జూన్02,సింగరేణి(కారేపల్లి):**తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కారేపల్లి మండలంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఎగరవేసి తెలంగాణ సాధనలో అమరుల త్యాగాలను స్మరించుకున్నారు.ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మల్లెల రవీంద్ర ప్రసాద్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఎంఆర్సీలో ఎంఈవో జయరాజు, పీహెచ్సీలో వైద్యాధికారి డాక్టర్ బి. సురేష్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై బైరు గోపి, సొసైటీ కార్యాలయంలో చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. గ్రామపంచాయతీ కార్యాలయాల్లో
సర్పంచ్‌లు జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు.సింగరేణి గ్రామపంచాయతీలో సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ) ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గ్రామపంచాయతీ కార్యాలయాన్ని మామిడి తోరణాలతో అందంగా అలంకరించి పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం తెలంగాణ ఉద్యమ వీరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టోనీ పిలుపునిచ్చారు.భాగ్యనగర్ తండాలో సర్పంచ్ బానోత్ హీరాలాల్ చదువులో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సన్మానించారు. సింగరేణిలో వార్డు సభ్యుడు మేకల కుమారస్వామి తనయ లాస్య పుట్టినరోజు వేడుకలను కూడా ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లలోకి అడుగుపెట్టిన లబ్ధిదారులు

**లబ్ధిదారుల సంతోషంలో భాగమైన ఎంపీడీవో మల్లెల రవీంద్ర ప్రసాద్**

**టీ మీడియా,జూన్02, సింగరేణి (కారేపల్లి):** ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలోని గేటుకారేపల్లి, రేగులగూడెం, భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీలలో నిర్మాణం పూర్తిచేసుకున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.గేటుకారేపల్లిలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో మల్లెల రవీంద్ర ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారుల కొత్త ఇళ్లకు రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశాలు చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రతి లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.నిర్మాణాలు పూర్తిచేసుకున్న వారికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, సర్పంచ్ పూసం ఎల్లయ్య పాల్గొన్నారు.రేగులగూడెంలో సర్పంచ్ ఈసం మోతీరస్వామి, డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్యలు గృహప్రవేశ కార్యక్రమాలు నిర్వహించగా,భాగ్యనగర్ తండాలో సర్పంచ్ బానోత్ హీరాలాల్ లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశాలు చేయించారు.ఈ కార్యక్రమంలో గుడిపూడి ట్రస్ట్ చైర్మన్ గుడిపూడి తిరుమలరావు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు



**టి మీడియా,జూన్2, ఖమ్మం రూరల్** :తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం రూరల్ రెవెన్యూ ఆఫీసులో ఘనంగా వేడుకలు నిర్వహించారు.జాతీయ జెండాను ఎగురవేసారు తహసీల్దార్ వినయేందర్ రెడ్డి . ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజల జీవితాలలో విశేష మార్పులు తీసుకువచ్చాయని, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, విద్య, వైద్యం, తాగునీరు, మౌలిక వసతులు, ఉపాధి రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం విశేష ప్రగతి సాధించిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ క్రాంతి, ఆర్ఐ జానీ, జిపిఓలు, తాసిల్దార్ ఆఫీస్ స్టాఫ్, ప్రజా ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.



## తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

**టీ మీడియా ,జూన్2,అశ్వాపురం:**మంగళవారం అశ్వాపురం గ్రామపంచాయతీలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ మరియు తెలంగాణ రాష్ట్ర సాధనకు పోరాడి అమరులు అయిన అమరవీరులకునివాళులర్పిండం జరిగింది తర్వాత సర్పంచ్ బానోత్ సదర్ లాల్ జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది.సర్పంచ్ బానోత్ సదర్ లాల్ మాట్లాడుతూ తెలంగాణ అమరవీరులు త్యాగాలు ఫలితమే తెలంగాణ, తెలంగాణ అభివృద్ధి కోసం మనమందరం పాటు పడాలి అన్ని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తుళ్లూరి ప్రకాష్ రావు,కార్యదర్శి యాకుబ్, వార్డ్ సభ్యులు వేములపల్లి హసీత,మొరివినేన్ని చంద్రకళ, నూకల లింగయ్య, చింతల అనుపమ, శెట్టిపల్లి రమాదేవి, కణతాల ధనలక్ష్మి, గ్రామ పెద్దలు వేములపల్లి రమేష్, అంగన్వాడి టీచర్స్ విజయ, సరళ, భారతి, మల్లికమ్మ మరియు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.



## లంబాడీలను ఎస్టీ జాబితా తొలగించాలి

**ఛలో పాకాల కొత్తగూడా పోరు కేక సభ**

**టీ మీడియా, జూన్2, ములుగు బ్యూరో :**ములుగు జిల్లా వెంకటాపురం మండలం కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహంలో ప్రాంగణంలోని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ వెంకటాపురం మండల కమిటీ అత్యవసర సమావేశాన్ని ఉపాధ్యక్షులు కొడెం భరత్ కుమార్ అధ్యక్షతనలో నిర్వహించారు .ఈ సమావేశాన్ని ఉద్దేశించి తుడుం దెబ్బ మండల అధ్యక్షులు తుర్స చంటి దొర మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులు ఎదుర్కొంటున్న సమస్యలపై అలాగే అక్రమంగా ఎస్టీ జాబితాలో కొనసాగుతున్న లంబాడీలను ఎస్టీ జాబితా తొలగించాలని ఏజెన్సీ ప్రాంతంలో అక్రమ వడ్డీ వ్యాపారస్తులు 20 ఏళ్లగా ఆదివాసి రక్తం తాగుతూ నడ్డి విరుస్తున్న అక్రమార్కులపై ఉక్కు పాదం మోపేందుకు ఆదివాసి యువత సంసిద్ధంగా ఉండాలంటూ మహబూబాబాద్ జిల్లా పాకాల కొత్తగూడా మండలం లో జరగనున్న ఆదివాసి పోరుకేక భారీ బహిరంగ సభకు ఆదివాసి యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా వెంకటాపురం మండల అధ్యక్షుడు తురస చంటి దొర పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పూనెం చందు, సోడి శ్రీను,గౌరవ అధ్యక్షులు పాయం వెంకటేశ్వర్లు,సుక్రం పవన్, సిద్దు, మరియు ఆదివాసి యువత యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బిటి3 విత్తనాలపై రైతులకు అవగాహన..

**-హెచ్‌టీ పత్తి విత్తనాలపై హెచ్చరిక**

**టి మీడియా, జూన్2, ఖమ్మం రూరల్:**ఖమ్మం రూరల్ మండలంలోని చింతపల్లి గ్రామ పంచాయతీలో రైతులకు నకిలీ విత్తనాలు, హెచ్‌టీ పత్తి విత్తనాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జె. ఉమా నగేశ్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, నకిలీ విత్తనాల కొనుగోలు వల్ల దిగుబడులు తగ్గి రైతులు ఆర్థికంగా నష్టపోతారని తెలిపారు. రైతులు తప్పనిసరిగా లైసెన్స్ కలిగిన డీలర్ల వద్ద నుంచే విత్తనాలను కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన ప్రతి సందర్భంలో బిల్లు తీసుకోవాలని సూచించారు.అలాగే హెచ్‌టీ పత్తి విత్తనాల విక్రయం, కొనుగోలు చట్టవిరుద్ధమని, ఎవరైనా అమ్మినా లేదా కొన్నా పోలీసుల సహకారంతో కేసులు నమోదు చేసి జరిమానా, జైలు శిక్ష వంటి చర్యలు తీసుకునే అవకాశం ఉందని హెచ్చరించారు.అదేవిధంగా పంట అవశేషాలను కాల్చరాదని, వాటి వల్ల నేల సారవంతత తగ్గడంతో పాటు పర్యావరణ కాలుష్యం ఏర్పడుతుందని వివరించారు. యూరియా ఎరువును అవసరమైన మేరకు మాత్రమే వినియోగించాలని, సేంద్రియ ఎరువుల వినియోగాన్ని పెంచి సేంద్రియ వ్యవసాయ పంటల వైపు రైతులు మొగ్గు చూపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ , ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి రవీందర్ , వ్యవసాయ విస్తరణ అధికారి వి. వంశీ , గ్రామ పెద్దలు మరియు రైతులు పాల్గొన్నారు.





## ఉద్యమ ఆకాంక్షలను ప్రభుత్వం నెరవేర్చాలి

**-నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు**

**టి మీడియా, జూన్ 2 ,కురవి:**ప్రజా ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేర్చే దిశగా పాలన కొనసాగించాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు .తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా కొరివి మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ఆవిర్భావం జరిగి పుష్కర కాలమైన తెలంగాణ అమరవీరుల ఆకాంక్షలు నెరవేర్చడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని, ఇప్పటికైనా ప్రజా ప్రభుత్వం తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చడానికి ప్రణాళికా సిద్ధంగా పాలన కొనసాగించాలని కోరారు. నాటి తెలంగాణ ఉద్యమశీలో రిపోర్టర్ గా తనదైన పాత్ర పోషించి ఉద్యమం ఉవ్వెత్తుగా ఎగసిపడడానికి తోడ్పడిన ఆంధ్రజ్యోతి రిపోర్టర్ ఆమెడ శ్రీధర్, ఉద్యమ కారుడు కిన్నెర మల్లయ్య లను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు బుడమ వెంకన్న, కొరవి టౌన్ కార్యదర్శి తుర్క రమేష్ దూదికట్ల సారయ్య, బొల్లం ఉప్పలయ్య,కలగూర నాగరాజు,కాట్యాల క్రిష్ణ,బొల్లం విజయ్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## కిడ్నీ వ్యాధిగ్రస్తుడికి పోలీస్ శాఖ ఆర్థిక సహాయం

**టీ మీడియా, జూన్2, ములుగు బ్యూరో :**ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలోని ముకునూరి పాలెం గ్రామానికీ చెందిన పూసూరి జిత్తు అనే బాలుడికి కిడ్నీసమస్యతో బాధపడుతున్నాడు. కిడ్నీ చెడిపోవడంతో చికిత్స చేయించేందుకు ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నారు. విషయం తెలిసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ సాహృదయంతో సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్యం రమేష్ , సబ్ ఇన్స్పెక్టర్ కొప్పుల తిరుపతి రావు, సాయికృష్ణ వారి దృష్టికి తీసుకెళ్లగా చికిత్స నిమిత్తం ఇరవై వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసారు.



## సబ్ స్టేషన్‌లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**టీ మీడియా,జూన్2 ముదిగొండ :**

ముదిగొండ మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయం వద్ద తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఏడిఈ రమ్య ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఎందరో అమరవీరుల త్యాగాల ఫలంగా సిద్ధించిన తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో, ముఖ్యంగా విద్యుత్ రంగంలో అద్భుతమైన ప్రగతి సాధించిందని కొనియాడారు. వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా సిబ్బంది నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, లైన్‌మెన్లు, సబ్ స్టేషన్ సిబ్బంది మరియు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# పదవ తరగతి ప్రతిభావంతులకు ఘన సన్మానం

**-జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల-మాటూరు,**



**టి మీడియా, జూన్ 2 , మధిర:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, మాటూరులో మంగళవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీహరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన టాప్-10 విద్యార్థులకు మాటూరు పుష్ప సహకారంతో నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. 555/600 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిన వేముల సిరి చందనకు రూ.2,000 నగదు బహుమతిని, మిగిలిన తొమ్మిది మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.1,000 చొప్పున గ్రామ సర్పంచ్ రాయభారపు పుల్లారావు గారి చేతుల మీదుగా అందజేశారు.అలాగే ఆంగ్ల ఉపాధ్యాయులు సంక్రాంతి శ్రీనివాసరావు ప్రథమ స్థానం సాధించిన వేముల సిరి చందనకు రూ.1,450, ద్వితీయ స్థానం పొందిన బాణాల సుశాంత్ రామ్‌కు రూ.1,000 నగదు బహుమతులు అందజేశారు. ఆంగ్ల విషయములో 94/100 అత్యధిక మార్కులు సాధించిన ముదిగొండ తేజశ్రీకి ప్రత్యేకంగా రూ.1,000 నగదు ప్రోత్సాహకాన్ని అందించారు. గ్రామ వాస్తవ్యులు బొర్రా శేషమ్మ గారి ద్వారా కూడా వేముల సిరి చందనకు 1000 రూపాయల నగదును అందజేయడం జరిగింది.సాంఘిక శాస్త్రంలో అత్యధికంగా 98 మార్కులు సాధించిన వేముల సిరి చందనతో పాటు, ద్వితీయ స్థానంలో నిలిచిన బాణాల సుశాంత్ రామ్, రెంటపల్లి రాహుల్ (ఇరువురికి 96 మార్కులు) మరియు 90కు పైగా మార్కులు సాధించిన మరో నలుగురు విద్యార్థులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం అభినందనీయమని గ్రామ సర్పంచ్ పుల్లారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ వెంకట రావమ్మ , వైస్ సర్పంచ్, గ్రామ పెద్దలు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కొలగాని ప్రసాదరావు, చేడే సునీత, భాగ్య శ్రీనివాసరావు, సంక్రాంతి శ్రీనివాసరావు, ఇబ్రాహీం, శ్రీనివాసరెడ్డి, ఇసాక్, ప్రసాద్ రావు రామరత్నం పాల్గొన్నారు.

# విద్యాశాఖ అధికారిణిగా డి. వసంతి బాధ్యతల స్వీకరణ



**టి మీడియా, జూన్ 2 , భద్రాద్రి కొత్తగూడెం :**జిల్లా నూతన జిల్లా విద్యాశాఖ అధికారిణి గా శ్రీమతి డి. వాసంతి మంగళవారంబాధ్యతలు స్వీకరించారు.నూతనంగా విధులలో చేరిన జిల్లా విద్యా శాఖాధికారిణి వాసంతి గారిని జిల్లా విద్యాశాఖా కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ శంభు ప్రసాద్ మరియు కార్యాలయ సిబ్బంది పుష్ప గుచ్చంతో స్వాగతం పలికారుబాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె జిల్లా కలెక్టర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు సంకేతంగా జిల్లా కలెక్టర్ గారికి మొక్కను అందజేశారు.జిల్లాలో విద్యా ప్రమాణాల మెరుగుదల, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల విద్యా ఫలితాల పెంపు, ప్రభుత్వ విద్యా కార్యక్రమాల సమర్థవంతమైన అమలుకు ప్రత్యేక కృషి చేస్తానని శ్రీమతి డి. వాసంతి గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అమరుల త్యాగాల-చిహ్నమే తెలంగాణ

**-సీనియర్ నాయకులు బజ్జూరి రాంరెడ్డి**



**టీ మీడియా జూన్ 2, కూసుమంచి:** స్వరాష్ట్రం, స్వపరిపాలన సాధన కోసం అసువులు బాసిన అమరవీరుల త్యాగాల చిహ్నమే తెలంగాణ రాష్ట్రమని భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు బజ్జూరి రాం రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని కూసుమంచి మండలంలోని అన్ని గ్రామపంచాయతీలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలు, బ్యాంకులు, వ్యాపార, వాణిజ్య సంస్థల వద్ద మంగళవారం జాతీయ జెండాను ఎగురవేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే భారత రాష్ట్ర సమితి ( బి.ఆర్.ఎస్ ) ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, పార్టీ జెండాను ఎగురవేసి, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తాము చేసిన పోరాటశీ అనుభవాలు గురించి నాయకులు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలోని నరసింహాల గూడెం గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ జెండాని ఎగుర వేసిన జిల్లా సీనియర్ నాయకులు బజ్జూరి రాంరెడ్డి మాట్లాడుతూ అలుపెరగని రాజీలేని పోరాటం చేస్తూ, దీక్షతో చావు నోట్లో కెళ్ళి తిరిగి ప్రాణాలతో రాష్ట్రాన్ని సాధించిన తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలంగాణ రాష్ట్ర పితామహుడిగా నిలిచారని కొనియాడారు. కూసుమంచి మండల తహసిల్దార్, ఎంపీడీవో, అన్ని ప్రభుత్వ కార్యాలయాల తో పాటు, కూసుమంచి గ్రామ సర్పంచ్ కొండ కృష్ణవేణి మహిపాల్, గురువాయిగూడెం సర్పంచ్ బానోతు బిక్షం నాయక్, అగ్రహారం సర్పంచ్ మల్లెల స్వాతి, మునిగేపల్లి సర్పంచ్ స్రవంతి, జుజ్జోల్ రావు పేట సర్పంచ్ దాట్ల సతీష్( సలీం )పాలేరు సర్పంచ్ బానోతు నాగేశ్వరరావు లు జాతీయ జెండాను ఎగురవేయగా, కార్యక్రమాల్లో నరసింహాల గూడెం మాజీ సర్పంచ్ జక్కుల వెంకటేశ్వర్లు, బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు శీలం శంకర్, కూసుమంచి మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ వీరభద్రం, కొండ మహిపాల్, ఉపేందర్, గంగా రవికుమార్, లింగా, రాము, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ పత్తి విత్తనాల విక్రయంపై పోలీసుల దాడి

టీక్యా తండాకు చెందిన జాటోత్ వెంకన్న నకిలీ పత్తి విత్తనాలను రైతులకు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. అలాగే అతనికి అతని అల్లుడు బర్మావత్ సోమన్న నకిలీ విత్తనాలను సరఫరా చేస్తున్నట్లు వెల్లడైంది. నకిలీ విత్తనాల విక్రయం ద్వారా అమాయక రైతులను మోసం చేస్తూ అక్రమ లాభాలు పొందుతున్నట్లు తేలడంతో ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.వ్యవసాయ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులను మోసం చేసే నకిలీ విత్తనాల ముఠాలపై ప్రత్యేక నిఘా ఉంచామని పోలీసులు పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై నిరంతర తనిఖీలు నిర్వహించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించి నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకోవడంలో కీలక పాత్ర పోషించిన తొర్రూర్ సీఐ, సీసీఎస్ సీఐతో పాటు పోలీసు సిబ్బందిని తొర్రూర్ డీఎస్పీ అభినందించారు.రైతులు విత్తనాలను కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని, ప్రభుత్వ అనుమతి పొందిన విక్రయ కేంద్రాల నుంచే విత్తనాలను కొనుగోలు చేయాలని, అనుమానాస్పదంగా కనిపించే విత్తనాల విక్రయాలపై వెంటనే పోలీసులకు లేదా వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని పోలీసులు సూచించారు.